
PRAASA PICHUKALU



# ప్రాస పిచ్చుకలు

హైకు కవితలు

ఈదొల్ల రేణుక

# PRAASA PICHUKALU


RENUKA EEDOLLA

BZC III Year

School of Emerging Writers

TSWRDC, Nizamabad.

| | | |
|---|---|---|
| Book Title | : | Praasa Pichukalu |
| Author | : | Renuka Eedolla |
| Chief Editor | : | Dr. Sandhya Deepthi. K |
| Editors | : | Sada Panga |
| Illustrations conceptualised by | : | Renuka Eedolla |
| Illustrations improvised by | : | Babu Kairamkonda |
| First Published | : | 2021 |
| Printed by | : | RK Digitals, Nizamabad |

The 100 A.M. Project
School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/ 98495 47239



A contemporary, deeply heartening coalescence of poetry and art, passionately springing forth from the hands of Renuka is a creatively arresting work that explores the interplay between word and image. The stunning illustrations in the work ***Praasa Pichukalu*** are conceptualised by the poet herself as she attempts to reimagine the haiku verse in a visual universe, crafting the expression anew! Renuka Eedolla lives in Mosra, Nizamabad district. She is currently pursuing BZC final year at TSWRDC, Nizamabad.

*- About the Author*

CHIEF EDITOR:
Dr. Sandhya Deepthi. K

EDITOR:
Sada Panga

ILLUSTRATIONS BY:
Renuka Eedolla

## Editor's Acknowledgement

Offering my sincere thanks to Mr. Gandla Ranjith Kumar, Omkar Concept Creators, Nizamabad for patiently engaging in type setting and designing process and Mr. Ch. Ravi Prasad, RK Digitals, Nizamabad for offering timely help in bringing out the printed version of the book. I thank Babu Kairamkonda Sir for helping the student improvise her artwork in the book. My deep gratitude to Dr. K. Tabassum, Principal, TSWRDC, Nizamabad for her unflinching encouragement towards all the literary activities we undertake to help students discover their creative potential. I thank Dr. Pavani Ayinampudi, OSD, for extending her support towards the smooth execution of the reading and writing programmes. My sincere thanks to Dr. Praveen Mamidala, Joint Secretary, TSWREIS, for his steadfast encouragement towards literary projects. I am much pleased to thank Sri D. Ronald Rose, Secretary, TSWREIS, as we look forward to create an extensive literary exchange among students. I specially thank Dr. RS Praveen Kumar Sir for initiating and approving the 100 A.M. project and establishing School of Emerging Writers at TSWRDC, Nizamabad; for being a driving force in shaping and building a generation of thinkers.




Dr. Sandhya Deepthi .K
Coordinator,
School of Emerging Writers
TSWRDC, Nizamabad

# ఈ కాలంతో నా కలం

ఈ కాలంతో నా కలం పరుగు ఎక్కడ, ఎలా మొదలయ్యిందో తెలుసు కానీ, ఎక్కడ ముగుస్తుందో తెలీదు. ప్రతి ప్రశ్నకు జవాబు నాకీ పుస్తకంలా ఈ కాలం పరిచయం చేస్తూనే ఉంది. నేను నోరు విప్పి వివరించలేక కలంతో బురదలో సుగంధం జాడ వెతుకుతూ చెట్టు తొర్రలో ఒరిగిపోయాను. బయటికి రాలేక కొమ్మల అంచులను కలంలా చెక్కి నిజమైన సుగంధాన్ని వెదజల్లుతానంటూ, నా కలం ఈ కాలం ఆటలో నా పాత్రని వివరించి, నా ఒక్కో పాదముద్ర ఒక్కో నిమిషానికి ఒక పదమై నా కలంతో కవితలా ఇలా మీ ముందున్నదే
ఈ నా "ప్రాస పిచ్చుకలు".


- రేణుక





చినిగిన పేజీ
అతుకులను సగం
అక్షరాల్ని సగం చూపిస్తుంది


సంద్రపు తెప్పలమీద
పడవ
భయంతో వణకుతుంది



సీతాకోకనై వాలనా
ముళ్ళకంప పైన
పువ్వని మోసపోతారేమో!




చిరు గాలికి ఊగుతున్న
కొమ్మలు
జోరు గాలిని ఊహించలేవు




చూడగానే చెప్పేసా
నాటకం
నా కళ్ళముందు గంతులేసిందని!






ఎర్రని కాటుక
పొగలై కమ్ముతుంది
రక్తపు కుంటలు నిండుతున్నాయి


అలనైనా, కలనైనా
నీలో నేనైనా
మనసైనా, మాటైనా
నీతో నేనెనా?




మట్టి గోడలకు
సున్నం
నిజరూపాన్ని ఒప్పుకోలేం




సులోచనాల నీడలో
నా గూడు
కమ్ముకుపోవడమే నా పని




ఎండిన కొమ్మల మీద
ఒంటరి కాకి
ఏ కవి కవిత్వమో !




నిటారుగా ఓ ఎత్తైన చెట్టు
తొంగిచూస్తూ....
నరికేస్తాడో? నీరు పోస్తాడో?






చిగురాకులు కూడ విషాన్ని
చిమ్మే సమయం
కదిలే నిమిషమే పరిచయం చేస్తుంది


దోపిడి జరిగింది
గుడిలో
లెక్కకి అందనన్ని చెమట చుక్కలు



జేబులోని గుండుసూది
నా గుండెల మీద
చలనమున్న శవాన్ని చేసింది




గోడలకి గోర్లతో
హత్యాప్రయత్నం
సున్నం కొట్టి కొత్తదనమన్నారు



చెరువులో చిందులేస్తున్న
వానజల్లు
ఎప్పటికయినా లీనమైపోకతప్పదు




అమ్మ రొమ్మున
అద్దాల మేడలు
అన్ని రూపాలు పరిచయమే




చల్లగాలి నా పైటను
తరుముతుంది
జోరు వర్షం నన్ను అలుముకుంది




సొరచేపల వేటకి వెళ్ళిన
కప్ప
నిజాన్ని గమనించక తప్పదు




నీ పాద ముద్రలు చూశాను నా
పుస్తకంలో
అలల అలజడికి లొంగిపోయాయి




ఎండిన ఆకులు
పాదం కింద
అరుపులతో గుసగుసలు





చుక్కల చీర కట్టిన
ఆకాశం
కన్నుకొట్టిన చందమామ


పిల్లగాలి చల్లదనం
రాత్రివేళ
ఏ నోరుని కట్టేస్తుందో!




పొగమంచుల పొరల
పరదాలు
ఒక్కో ప్రళయం చూశాను




చిగురుకి తల వంచనా
మళ్ళీ జన్మించావని
ప్రోత్సాహం కోరుతుందేమో!



సోయగం సొగసు
అంకితం
హొయలున్న తీగలకి




గడిచే ప్రతీక్షణం
జ్ఞాపకమే
గతం పుస్తకంలోని పేజీ అని






నీలి మబ్బులు దాచినంత
దు:ఖం
నా ఓపిక అంచులు దాచలేవు


నవరంధ్రాల పనీతీరొక
గమ్మత్తు
కనీ, వినీ ఎరుగని ఆలోచన ఎక్కడిదో!




పసిబిడ్డ బోసినవ్వు
అందం
ఏ దోషం ఎరుగదు




బయలుదేరింది
సునామి
కొండెక్కింది దీపం




శాశ్వతం కాని కష్టాలను
ప్రతీక్షణం
తలచుకొని తలవంచుతాం!




సూటిగా చంద్రబింబం
చెరువులో
చిట్లిన అరవిందం




ఒంటరిగా చందమామని
చూడటం
మనతో మనం
మాట్లాడుకోవడం ఒక్కటే!




తలరాతని మార్చలేను
కనిపించదు కనుక
గమనిస్తాను ప్రతిక్షణం






ఘల్లున సవ్వడితో
మెలుకువ నాకు
చిరు నవ్వుతో పరుగు


కంచె లోపల పాతుకుపోయిన
మౌనం
ఎప్పుడు బయటపడుతుందో



ఒంటరిగా గడిపే
జీవితం
కోరికలకు సెలవు అడుగుతుంది




కన్నీళ్ళకు బదులు
వాంఛలు
రెక్కలతో ఎగిరిపోవాలి






కనుబొమ్మల మధ్య
సింధూరం
ఏ భాషా సరిపోదు


ఎడారిలో సుడిగాలి
పరుగు
అణువు ఆకారం చూశాను



చెదలు కట్టిన
గూడు
విషానికి నీడ




నెమలి పిలుపు
నా వెనుక
చెవి డొప్పల్ని వణికించింది




నెమలి ఫింఛానికి
రంగులు
సింగిడితో బేరం




సంతోషం వెల్లువలా
వికసించినప్పుడు
పురుగుల దాడులు తప్పవు




తీరాన్ని కమ్ముకునే కెరటాల
అలజడి
నా పాదాల్ని ముద్దాడే వరకు తెలీదు




స్నేహ సంద్రంపై
వెన్నెల నీడ
ఏ అలకి లొంగిపోదు



ఈ కాలంతో నా కలం
కవిత్వం
ఆలోచనలతో సాగిపోనీ




జీవితం ఒక చదరంగం
ప్రతి అడుగుకి
సమాధానం చెప్పక తప్పదు



ఊబిలో కూరుకుపోతున్న
ప్రాణం
చిటపట చిందులేస్తున్న భయం




ఒంటరి సమయం
కన్నీళ్ళ పరిచయం
గుర్తు తెలియద్దని పరుగుతీస్తుంటుంది



అమ్మ ఒడిలో కలవరపడిన
పసితనానికి
చీరకొంగే కవచం




ఈ వేల విహారయాత్రలో
నా ఊహలు
కొత్త ప్రపంచాన్ని వెతుకుతున్నాయి





పగడాల ముగ్గులు
నా మెడలో
వన్నెలు ఒలుకపోసుకున్నట్లుగా!


కరెంటు తీగమీద
వాలిన పక్షి
తోక దాచుకోవడం మర్చిపోయిందా?




చాటుగా పాముల
పుట్ట
కోరలతో సమాధానం




ఎంత ఎత్తుకి ఎగిరినా
రెక్కల అలసట
విశ్రాంతి హక్కున చేరక తప్పదు




సూర్యకిరణాల దాడికి
ప్రతి అణువు నేలని
వాటి విభిన్న కోరలతో కౌగిలింత



ఊరు దాటిపోతున్న
ఆలోచన
ఏ బందిఖాన సంకేళ్ళను మోస్తుందో?




కిటికీలోంచి
ఓ జాన చూపు
వాడిపోయిన కుసుమాందం






ప్రతి గడపలో ఓ కన్నీటి
సుడిగుండం
కారణం వివరించలేను

ఈవేల నిశ్శబ్దం
నన్ను తరుముతుంది
ముళ్ళ కంచెలు తెంచమని




ఓ ఆడజన్మకి మాత్రమే
సముద్రం లోతు
దాని బరువు తెలుస్తుంది



దారాన్ని ఒదిలివెళ్ళిన
పూసలు
పేగుతెంచుకున్న బిడ్డలు




నీడనిచ్చే కొమ్మయినా
కొన్నిసార్లు
దాని కోరలతో కాటువేస్తుంది



ఊహకు చిక్కింది
కళ్ళకు అందదు
కళ్ళకు అందందే
ఊహకు చిక్కదు




చీకటి శత్రువు
వెలుగు
ప్రతిరోజు ఓ ఒప్పందం



ఈ కాలంతో కదలని
నా కలం
ఓ కల్పిత పాత్ర




ప్రతి సవాలుని అనుకూలంగా
మార్చటం
ఊహలతో నిచ్చెనలెయ్యటం






నిశిలో పొగమంచు
శశికి
మెరుస్తూ లొంగిపోతుంది


ఆడపిల్లగా పుట్టడం
వరం
కోరుకోను మళ్ళీ!



విసిరేసిన విస్తరాకుల
అవసరం
చెత్తకుండి కడుపునింపింది




కొండ మీద
గడ్డి
విత్తుని మొలకెత్తనివ్వదు




ఒడల కింద
సొరచేప
పదును పరిచయం




చూసి తిప్పుకున్న
చూపు
కదులుతూనే ఉన్న బొమ్మ






సాయంకాలం సంధ్యా
పక్షుల అలల తీరం
ఒక సంకేతం


నా గడియారం
గుండె చప్పుడు
నిలిచే క్షణం తెలీదు




నల్లని కురులు
కాటుక
ఆకర్షణతో సంభాషణ




తిరిగిరాదు
వెలుగులో వెన్నెల
పిలిచినా వినిపించుకోదు




శృతి లేని గానం
ప్రయాణం
ఏ తీరాన్ని చేరనివ్వద్దు




చివరి దశలో
కలం
ఒక్కసారిగా ప్రదర్శన



చీకటి పరీక్షలోని
జీవితం
బహుశా భవిష్యత్ కోసమేమో!




నా అడుగులో అడుగైన
నీడ
నా పరిచయం




సెలయేటి గట్టుమీద
నిల్చుంటే
నేనే పరుగు తీసినట్టుంది




దేవుడున్నాడని తెలియని
నమ్మకం
సంకల్ప ధైర్యమే నా విజయం



చేయి జారిన గాజుసీస
గునపం
ఏ తీరానికి దారి చూపిస్తుందో!




గుడిలో గంటల
పిలుపు
నన్ను మేల్కొలుపుతుంది



సిగ్గుబిల్ల సిగ్గుపడుతూ
సిరస్సుమీద
ఒప్పందానికి సరేనంది




కపటంతో మనిషి
మనసు
బతుకుల్లో కల్లోలం




నా పైన పైరు
పిల్లగాలి
వరదలై పొంగింది




పీడకలల ఘోష
పట్టపగలు
నిద్రని కమ్మేసింది!



దూరంగా నన్ను చూసింది
ఓ జాన
మౌనమే పిలుపుగా!




మనసులోని సంభాషణ
కళ్ళతో
మౌనగీతం




అలంకరణ
అద్దానికి భూతం
చూపుకి అందం




కాటుక కళ్ళ
అందం
రెప్ప వాల్చనివ్వదు




ముళ్ళ ఆకులు
వాకిలికి
రంగవల్లిక నా కళ్ళకి




చిరు జల్లు కురిపించనా
ఉరుము మీద
కోపం చల్లారిపోతుంది




తొందరపాటుతో నా వెంట
అడుగులు
గుంతల్లో నా కలలు



దీర్ఘంగా ఆలోచిస్తూ
దూకడం
గతాన్ని తిరిగి చూడటం



మంచుకింద
మంట
కరిగిపోవునో! చల్లారునో!



తలరాతని మార్చలేను
కనిపించదు కనుక
గమనిస్తాను ప్రతిక్షణం

School of Emerging Writers (SEW)
TSWRDC, Nizamabad
schoolofemergingwriters@gmail.com/  9849547239
Instagram: sew_tswrdc